# కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు



మిరుదొడ్డి పట్టణంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మిరుదొడ్డి, నవంబర్ 21: కారు చీకట్లు మళ్లీ గ్రామాల్లో రావద్దంటే ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మొద్దని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాస కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ దార స్వామి అన్నారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆయనకు మద్దతుగా మంగళవారం మిరుదొడ్డి టౌన్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలు డిపాజిట్లు కాపాడుకోవడానికి పోటీ పడుతున్నాయని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపునకు శ్రీరామరక్షగా నిలుస్తాయని తెలిపారు. ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు మద్దెల చంద్రం, బీఆర్ఎస్ నాయకులు దార మల్లయ్య, గొట్టం నర్సింహులు, మద్దెల మల్లేశం, గొట్టం స్వామి, ర్యాకం చంద్రం, నక్క రాజయ్య, పంతకాని కొమురయ్య, దార కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాయీ బ్రాహ్మణుల మద్దతు బీఆర్ఎస్‌కే..



ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డిని కలిసి మద్దతు తెలుపుతున్న నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు

గజ్వేల్ అర్బన్, నవంబర్ 21: సీఎం కేసీఆర్‌తో నాయీబ్రాహ్మణులకు గుర్తింపు లభించిందని తెలంగాణ రాష్ట్ర నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిని ఆయన సంఘం నాయకులతో కలిసి సీఎం కేసీఆర్‌కు నాయీబ్రాహ్మణ సంఘం మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయీబ్రాహ్మణుల గురించి అసెంబ్లీలో గొప్పగా మాట్లాడారని, గత ప్రభుత్వాలు ఎప్పుడూ చేయనివిధంగా ప్రతి సెలూన్‌కు 250యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నారని, 36,500ల హెయిర్ సెలూన్లకు సబ్సిడీ లభించగా, 17వేల సెలూన్లకు ఉచిత వైరు, మీటరు వచ్చిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రూ.వందల కోట్లు ఖర్చు చేయడం నాయీబ్రాహ్మణుల అదృష్టమన్నారు. హైదరాబాద్ పరిధిలోని బాటసింగారంలో రూ.2కోట్ల విలువైన రెండెకరాలు నాయీ బ్రాహ్మణ ఆత్మగౌరవ భవనం నిర్మాణానికి మంజూరు చేసినట్లు తెలిపారు. దీనికి గత నెలలో భూమిపూజ చేసినట్లు చెప్పారు. కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ఆధునిక పద్ధతిలో క్షౌరవృత్తిని చేయడానికి శిక్షణ తరగతులు, భోజనవసతితో 1,200ల మందికి ఉచితంగా శిక్షణ ఇచ్చారన్నారు. యాదాద్రిలో రూ.50 టికెట్‌పై పనిచేస్తున్న నాయీబ్రాహ్మణులకు 60శాతం డబ్బులు ఇవ్వడం హర్షణీయమన్నారు. నాయీబ్రాహ్మణులకు బీసీబంధు ద్వారా వందలాది మందికి రూ.లక్ష చొప్పున అందించినట్లు తెలిపారు. ప్రతి సంక్షేమ పథకంలో నాయీబ్రాహ్మణులకు అవకాశం కల్పించిన కేసీఆర్‌కే ఓటు వేసి మూడోసారి సీఎం చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంబర్తి శ్రీనివాస్, నాయకులు జాలిగామ విద్యాకర్, శ్రీనివాస్, రాజు, శ్రీనివాస్, వెంకటేశ్, విజయ్, సుధాకర్, నరేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.




వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి, ఇతర అధికారులు

## పోలింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

సిద్దిపేట అర్బన్, నవంబర్ 21 : అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్రస్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి శాసన సభ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యవసర సేవలు కింద విధులు నిర్వహించే ఓటర్లు తమ ఓటును ముందస్తుగా వినియోగించునేందుకు రిటర్నింగ్ కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇంటి వద్ద నుంచి ఓటు వేసే ఓటర్ల జాబితాను అభ్యర్థులకు అందజేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో వంద శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 60 శాతం వెబ్ కాస్టింగ్ చేయాలని.. మిగిలిన కేంద్రాల బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని ప్రతి ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేయాలన్నారు. పంపిణీపై ప్రతిరోజు రివ్యూ నిర్వహించాలన్నారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలన్నారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలన్నారు. ఎన్నికల ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో నాగరాజమ్మ, సిద్దిపేట ఆర్వో రమేశ్‌బాబు, ఎలక్షన్ డీటీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## హత్యా రాజకీయాలు తగవు

దుబ్బాక, నవంబర్ 20: సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజల దేవుడని, సబ్బండ వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్న కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారని బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత అన్నారు. మంగళవారం దుబ్బాక మండలం ఆరెపల్లి, అచ్చుమయిపల్లి, పరశురాంనగర్ గ్రామాల్లోజడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంజులత మాట్లాడుతూ.. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా తెలంగాణలో బీఆర్ఎస్ విజయం ఖాయమన్నారు. దుబ్బాక ఉప ఎన్నికలో మాయమాటలతో ఎమ్మెల్యే అయిన రఘునందన్‌రావుకు ఈ ఎన్నికలో డిపాజిట్ కూడా రాదన్నారు. దుబ్బాకలో హత్యా రాజకీయాలకు చరమగీతం పాడాలని కోరారు. ఓట్ల కోసమే గ్రామాల్లోకి వచ్చే నాయకులను నమ్మొద్దని, నిరంతరం ప్రజలతో మమేకంగా ఉండే ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నాయకుడు సోలిపేట సతీశ్‌రెడ్డి, దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పలతాకిషన్‌రెడ్డి, సర్పంచ్‌లు సంతోషలక్ష్మి కృష్ణంరాజు, బీఆర్ఎస్ నాయకులు రజినీకాంత్‌రెడ్డి, భూపతి, దేవరాజ్ పాల్గొన్నారు.



ఆరెపల్లిలో ప్రచారం చేస్తున్న ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత, జడ్పీ చైర్‌పర్సన్

# కేటీఆర్ సభకు గులాబీ దండు



దుబ్బాక టౌన్: దౌల్తాబాద్‌కు బైక్ ర్యాలీతో వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

దుబ్బాక టౌన్, నవంబర్ 21: దౌల్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంగళవారం రోడ్డు షో నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు బండి రాజు, బట్టు ఎల్లం ఆధ్వర్యంలో కేటీఆర్ రోడ్డు షోకు దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున దౌల్తాబాద్ వరకు భారీ బైక్ ర్యాలీతో తరలి వెళ్లారు. యువకులు బైక్ ర్యాలీ తీశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్‌కు భారీగా తరలిన యువత



మిరుదొడ్డి: ఖాజీపూర్ నుంచి దౌల్తాబాద్‌కు తరలివెళ్తున్న నాయకులు

మిరుదొడ్డి(అక్బర్‌పేట–భూంపల్లి) నవంబర్ 21: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దుబ్బాక నియోజకవర్గంలోని దౌల్తాబాద్‌లో పర్యటిస్తున్న క్రమంలో మంగళవారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల నుంచి బీఆర్ఎస్ యువకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, బీఆర్ఎస్ అక్బర్‌పేట–భూంపల్లి మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, మాజీ ఎంపీపీ పంజాల కవితాశ్రీనివాస్ గౌడ్‌ల ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలివెళ్లారు.

# రహదారులపై రయ్‌రయ్..



మిరుదొడ్డి టౌన్ నుంచి బైక్ ర్యాలీగా వెళ్తున్న యువకులు

మిరుదొడ్డి, నవంబర్ 21: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడానికి గ్రామాల్లోని యువత కంకణబద్ధులై ఉన్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభకు మండల కేంద్రమైన మిరుదొడ్డి టౌన్‌తో పాటు ఆయా గ్రామాల నుంచి యువకులు బైక్ ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కమలాకర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపుతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు దిమ్మతిరగం ఖాయమన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజల్లో విశ్వాసం కోల్పోయాయని, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువత విభాగం మండల అధ్యక్షుడు ధర్మారం కుమార్, టౌన్ అధ్యక్షుడు మద్దెల నరేశ్, గుండం రాజహేందర్‌రెడ్డి, సోమేశ్వర్‌రెడ్డి, సుధీర్ ఆయా గ్రామాల యువకులు ఉన్నారు.